


పెన్ పవర్

9 YEAR ANNIVERSARY

ఉభయ గోదావరి

కాకినాడ - డా॥ అంబేద్కర్ కోనసీమ - తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి - ఏలూరు


# అధికారులు అప్రమత్తంగా ఉండండి -సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ్



**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 4 :**కురుస్తున్న వర్షాల కారణంగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తూర్పుగోదావరి జిల్లా సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ్ అన్నారు.గోపాలపురం మండలంలోని సాగిపాడు,దొండపూడి గ్రామాల మధ్య ఉన్న కొవ్వాడ కాలువ కాజ్వేను సబ్ కలెక్టర్ బుధవారం పరిశీలించారు.సాగిపాడు గ్రామానికి ఇరువైపులా నుండి కొవ్వాడ కాలువ ప్రవహిస్తూ ఉంటుంది.గోపాలపురం నుండి దొండపూడి వెళ్లే ప్రధాన రహదారిపై నుండి ఈ కాలువ రెండు చోట్ల ప్రవహిస్తుంది.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వాగులు,వంకలు పొంగిపొర్లుతూ ఉండడంతో కొవ్వాడ జలాశయం నుండి నీరు కాలువల ద్వారా దిగువ భాగానికి వెళ్తున్నది.ఈ సందర్భంలో సాగిపాడు గ్రామం వద్ద కొవ్వాడ కాజ్వే పైనుండి ప్రమాద భరితంగా వెళ్తున్న నీటిని సబ్ కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ఈ కాజ్వే పై రహదారులను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు.ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇదిలా ఉంటే గతంలో ఈ కాలువ ఉధృతంగా ఎన్నో ప్రమాదాలకు కారణం అయిందని చెప్పవచ్చు.అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.సబ్ కలెక్టర్ వెంట తహాసిల్దార్ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# చెత్త నుండి దుర్వాసన భరించలేకపోతున్నాం



**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబరు 04:** మండలంలోని నెగ్గిపూడి పంచాయతీ పరిధిలో ఎస్ వి జి హైస్కూల్ రోడ్ లో గత పదిహేను రోజులు నుండి చెత్త పేరుకు పోయి దుర్వాసన వెధ జల్లుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు కంపు మరింత ఎక్కువైందని హై స్కూల్ గ్రౌండ్ లోని వాకర్స్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు ఇంట్లోని వ్యర్థాలు కూడా పట్టుకొచ్చి ఇక్కడ పడవేస్తున్నారని పాదచారులు వాపోతున్నారు. కనీసం చెత్తబుట్టైన పురమించాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో వార్త దినపత్రికలో ప్రచురిస్తే వెంటనే శుభ్రం చేసి ఫోటోలు పెట్టారు. మరల మామూలు అయ్యి పోయిందని స్థానికులుగగ్గోలు పెడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే శుభ్రం చేయించాలని కోరారు. ఈ దారిలో గవర్నమెంట్ స్కూల్లో , ప్రైవేట్ స్కూల్, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల, విద్యుత్ శాఖ ఆఫీసు, అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన క్రీడా మైదానం కలవు. సుమారు రెండువేల మంది ఈ మార్గం నుండి ప్రయాణిస్తారు. సంబంధిత అధికారులు ఇక్కడ చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏలేరు జలాల విడుదల.



**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** జిల్లా కలెక్టర్ ఎస్ షాన్ మోహన్ ఆదేశాల మేరకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఏలేరు జలాలను బుధవారం విడుదల చేసినట్లు ఏలేరు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.
ఏలేరు జలాశయాన్ని సందర్శించిన కలెక్టర్
ఏలేరు ప్రాజెక్టు జలాశయం ప్రస్తుత నీటిమట్టం,పరిసర ప్రాంతాల కాలువ పరిస్థితిని ప్రాజెక్ట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏలేరు ప్రాజెక్టు నీటిమట్టాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఏలేరు జలాశయం పరిధిలో కాలువలకు ఎక్కడైనా గండ్లు పడే అవకాశం ఉందా వెంటనే వాటిని బలోపేతం చేయాలని కలెక్టర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు సామర్థ్యం 24.11 టీఎంసీలు కాగా ప్రస్తుతం19.91 టీఎంసీలు మాత్రమే నీటి నెలలో ఉన్నాయని ఎటువంటి ప్రమాదము లేదని అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1500 క్యూసెక్కులు నీరు విడుదల చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి ప్రతిరోజు ఎన్ని క్యూసెక్కులు నీరు వదలేందుకు అవసరమైన షెడ్యూల్ రూపొందించాలని, ప్రాజెక్టు 24 టీఎంసీలు నిండిన తర్వాత పై నుంచి ఎంత నీరు వచ్చిన అంతా నీరు కిందకు వదిలే ముందు క్రింద ఉన్న గ్రామాల వారిని అప్రమత్తం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఏలేరు జలాశయం పరిధిలో కాలువలకు గండ్లు పడకుండా అత్యవసర పనులు చేపట్టాల్సిన ప్రాంతాలను ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు అధికారులు మ్యాప్ లు ద్వారా వివారించారు . ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.
ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం ఆర్డీవో జే. సీతారామరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, ఏలేశ్వరం జలాశయం ఈఈ బి.భాస్కర రావు, ఏలేశ్వరం తహసీల్దార్ ఆర్ వెంకటేశ్వరరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.
బంగాళాఖాతంలో మరో అల్పపీడన ప్రభావంతో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు విజయవాడ ను ముంచెత్తడంతో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఈమధ్య కురుస్తున్న భారీ వర్షాలు మునుపెన్నడూ లేని విధంగా రికార్డులను సృష్టిస్తున్నాయి. గతంలో ఏలేరు రిజర్వాయర్ హరివాహక ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు రాత్రికి రాత్రే వరద తాకిడి పెరగడంతో ఒక్కసారిగా 12వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయవలసిన పరిస్థితిలు ఏర్పడ్డాయి. దీంతో ఏలేరు రిజర్వాయర్ దిగువ మండలాల లోతట్టు ప్రాంతాలు నీట మునిగి ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే గతాన్ని దృష్టిలో పెట్టుకొని ఏలేరు రిజర్వాయర్ దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ముందస్తుగా ఏలేరు జలాలను దిగువకు వదిలేందుకు అధికారులు నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ ఎస్ షాన్ మోహన్ బుధవారం మధ్యాహ్నం ఏలేరు రిజర్వాయర్ను

-4లో

# రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు..





- ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం..
- వీడియో కాన్ఫరెన్స్లో అధికారులతో కలెక్టర్

**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్, రిపోర్టర్ సెప్టెంబర్ 4:**
రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వరదలు, వర్షాలను ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బుధవారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మండల ప్రత్యేక అధికారులు, డివిజనల్ అధికారులు మండలాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్రస్థాయిలో వరదలు,వర్షాలు ఎదుర్కోవడంలో తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ...
రానున్న రెండు మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. ఆత్రేయపురం రావులపాలెం సఖినేటిపల్లి మల్కిపురం మండలాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని మిగిలిన మండలాలలో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది అన్నారు. ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఐదు లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారని గురువారం ఉదయానికి 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మండల ప్రత్యేక డివిజనల్, మండల స్థాయి అధికారులు వారి మండలాలలోని మరమ్మతులకు గురైన అవుట్ ఫాల్ స్లుయిజ్ లు, బలహీన ఏటిగట్ల వద్ద ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. డ్రైన్లు కాలువలు నదులలో కలిసే ప్రాంతాల వద్ద ఎటువంటి అవరోధాలు లేకుండా ముంపునీరు కిందకు దిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరదల వల్ల ప్రభావితమయ్యే బలహీనమైన కాజ్ వేలు, వంతెనలు, కల్వర్టులు ను గుర్తించి భారీ వాహనాలు వాటి మీద ప్రయాణించకుండా తాత్కాలికంగా గడ్డర్లు ఏర్పాటు చేయాలన్నారు. వీటిని పర్యవేక్షించడానికి సిబ్బందిని నియమించాలన్నారు. మండల స్థాయి బృందాల అనుమతితోనే ఫెర్రీలను నిర్వహించాలని.. ఫెర్రీల వద్ద అవసరమైన లైఫ్ జాకెట్లు లైఫ్ బోయ్ లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫెర్రీల పాయింట్ వద్ద రెవెన్యూ పంచాయతీ పోలీస్ సిబ్బంది ఉండాలన్నారు. ప్రతి ఫెర్రీ పాయింట్ కు ఒక ఇన్చార్జిను నియమించాలన్నారు. లోతట్టు గ్రామాల లోని త్వరలో ప్రసవం జరిగే అవకాశం ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలాలలో ఎలక్ట్రికల్ లైన్ లు ఎన్ని కిలోమీటర్లు ఉన్నాయి, ఎన్ని విద్యుత్ స్తంభాలు ఒరిగి ఉన్నాయి, విద్యుత్ తీగలు వేలాడుతూ ఏమైనా ఉన్నాయా అన్న విషయాలపై అవగాహన కలిగించుకొని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో పునరావస కేంద్రాలను గుర్తించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. 7 నుంచి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు గోదావరిలో చేరగానే జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో మంచినీటి కులాయి పైపులైన్లు నీట మునిగి నీరు కలుషితం అవుతుందని.. ఆయా ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరదల సమయంలో పంపిణీ చేయడానికి నిత్యావసర సరుకులు తగినంత మేర స్టాకు ఉంచాలని పౌరసరఫరాల అధికారులకు సూచించారు. జిల్లాలో ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పంట పొలాలు ముంపుకు గురవకుండా వ్యవసాయ ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అతి భారీ వర్షాలు వరదలు సమయంలో ప్రభావితమయ్యే ప్రాంతాలను గుర్తిస్తూ మండలాల వారీగా మ్యాపులు తయారు చేయడం జరిగిందని .. బుధవారం సాయంత్రం లోగా మ్యాపులను మండలాలకు అందిస్తామన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమావేశం నిర్వహించుకుని తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ సమావేశపు మినిట్స్ ను కలెక్టరేట్ కు పంపాలన్నారు. అధికారులు సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు, జిల్లా, డివిజనల్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# పంట పొలాలను ముంచుతున్న కొవ్వాడ కాలువ

**గోపాలపురం,పెన్ పవర్ సెప్టెంబర్ 4 :**వర్షాకాలం వచ్చిందంటే చాలు కొవ్వాడ కాలువ తన ప్రతాపాన్ని చూపిస్తూనే ఉంటుంది. కాలువ నీరు ఉధృతంగా ప్రవహించి వందలాది ఎకరాల్లోని పంటపొలాలను ముంచడం ఆనవాయితీగా మారింది.మండలంలోని చిట్యాల,వెంకటాయపాలెం,చెరుకుమిల్లి గ్రామాల శివారులో నుండి ఈ కాలువ దిగువకు ప్రవహిస్తూ ఉంటుంది.వర్షాల కారణంగా కాలువ ఉధృతంగా ప్రవహించి ఇరువైపులా ఉన్న పంట పొలాలను పాడు చేస్తుంది.ఈ ప్రాంతంలోని కాలువ పరిసరాలలో ఉన్న రైతులు గంపెడు ఆశతో తమ పొలాల్లో నాట్లు వేస్తారు.పంట ఏపుగా పెరుగుతున్న తరుణంలో వర్షాలు కురిసి కాలువ నీరు పంటలను ముంచుతుంది.ప్రతి ఏటా ఇదే తరహాలో రైతులు పంటలు వేయడం కొవ్వాడ కాలువ ముంపుకు గురవడం శరా మామూలు అయింది.ఈ సమస్యను పరిష్కరించాలని రైతులు దశాబ్దాల తరబడి గగ్గోలు పెడుతూనే ఉన్నారు.కొవ్వాడ కాలువ పూడుక తీసి ఇరువైపులనున్న గట్లను పటిష్టం చేస్తే కొంత నష్టం నివారించవచ్చని అధికారులు చెబుతున్నారు.అయితే గత ప్రభుత్వ హయాంలో అక్కడి పరిస్థితిని సమీక్షించిన మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్ళారు.ప్రతి ఏటా వందలాది ఎకరాలు పంట ముంపుకు గురై రైతులు లక్షల నష్టాన్ని చవిచూస్తున్నారని తెలిపారు.ఆ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.అనంతరం ఈ ఏడాది కురిసిన వర్షాలకు పంటలు మళ్లీ నీటిముంపుకు గురై వరి చేలు చెరువులను తలపించే విధంగా మారాయి.విషయం తెలుసుకున్న ప్రస్తుత ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు నేరుగా కాలువ వద్దకు వెళ్లి పంట పొలాలను పరిశీలించారు.రైతులకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.కాలువ సమస్యకు చరమగీతం పాడతానన్నారు.ఇదిలా ఉంటే ఈ ఏడాది తరచూ కురుస్తున్న వర్షాలకు కాలువ పరిసర ప్రాంతాల్లోని పంట పొలాలు పూర్తిగా నీటితో నిండిపోయాయి.సుమారు నెలరోజులుగా ఆ నీరు పంట పొలాల్లోనే తిష్ట వేసింది.కొన్నిచోట్ల వరి పొలాల్లో కలువ పూలు పూయడం విశేషం.

-4లో

# లంక గ్రామాలలో పర్యటించిన జాయింట్ కలెక్టర్ టి . నిషాంతి.





**ముమ్మిడివరం/అయినవిల్లి అమలాపురం పెన్ పవర్ ,స్టాఫ్ రిపోర్ట్ , సెప్టెంబర్ 04.:**భారీ వర్షాలు, గోదావరి వరదలను ఎదుర్కొనే సన్నద్ధతపై ముమ్మిడివరం మండలంలోని లంక గ్రామాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి బుధవారం మధ్యాహ్నం పర్యటించారు. మొదటగా గురుజాపు లంకలోని గౌతమీ గోదావరి ఏటిగట్టును పరిశీలించారు. గురజాపులంకలో ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న పంట పొలాలను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. అనంతరం కూనలంకలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం లంకా ఆఫ్ తానే లంకలో సచివాలయాన్ని సందర్శించారు. గ్రామ సర్పంచ్ గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా గ్రామాలలో పారిశు ద్ధ్యం సరిగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

గురజాపులంక, కూనలంక, లంక ఆఫ్ తానే లంక గ్రామస్తులు లంకల్లో ఉన్న పశువులకు పాలు తీయడం, కూరగాయలు తెచ్చుకోవడం వంటి పనులకు రాకపోకలు సాగించాల్సి ఉంటుందని... వరద పెరుగుతున్న నేపథ్యంలో మూడు మెకనైజ్డ్ పడవలు ఏర్పాటు చేయాలని అభ్యర్థించగా .. బోట్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు.. అలాగే అయినవిల్లి మండలం, కొండుకుదురు లంక, పొట్టిలంక లో బుధవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి పర్యటించి భారీ వర్షాలు వరద సన్నద్ధతను పరిశీలించారు పొట్టిలంకలో తుఫాన్ సెంటర్లను పరిశీలించారు అధికారులకు పలు సూచనలు చేశారు కొండుకుదురులంకలో గోదావరి కోతకు గురి అవుతున్న ప్రాంతాలను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మధుసూదన్ రెవెన్యూ మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో మామిడికుదురు మండల ప్రత్యేక అధికారి మధుసూదన్, రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధరిత్రి రక్షిత సమితి ఆధ్వర్యంలో ఎస్పి కి మట్టి వినాయక ప్రతిమ అందజేత



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 4 :**కాలుష్య నియంత్రణ మండలి మరియు ధరిత్రి రక్షిత సమితి సంయుక్త ఆధ్వర్యంలో గత 14 సంవత్సరాలుగా జలకాలుష్యం నివారణకు మటితో చేసిన గణపతిని పూజించాలని పెద్దఎత్తున ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తుంద ని జె.ఎన్.టి.యు.కె. ఇన్చార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మురళీ కృష్ణ పేర్కొన్నారు.కాకినాడలో ఆంధ్రప్రదేష్ కాలుష్యనియంత్రణమండలి కాకినాడ ధరిత్రి రక్షిత సమితి సంయుక్త ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించారు. కార్యక్రమానికి ధరిత్రి రక్షిత సమితి అద్యక్షురాలు శీమకుర్తి సురేఖ అద్యక్షత వహించగా జె.ఎన్.టి.యు.కె. వైసస్సీలర్ ప్రో?మురళీకృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని మట్టి గణపతి విగ్రహాల పంపిణీని ప్రారంబించారు. ఆంధ్రప్రదేష్ కాలుష్యనియంత్రణమండలి ఇ.ఇ. సందీప్ రెడ్డి విశిష్ట అతిథిగా పాల్గొని ధరిత్రి రక్షిత సమితి వినాయక వత్రకల్పలను ఆవిష్కరించారు. అనంతరం ఎస్.వి. విక్రాంత్ పాటిల్, అడ్మిన్ ఎస్.పి. భాస్కరరావులకు మట్టి వినాయక ప్రతిమలను అందించారు. ఈసందర్భంగా జె.ఎన్.టి.యు..కె. ఇన్చార్జి వైస్చస్సీలర్ ప్రో? మురళీకృష్ణ, ఇ.ఇ. సందీప్ రెడ్డి, ధరిత్రి రక్షిత సమితి అద్యక్షురాలు సురేఖ మీడియాతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి
నరసింగరావు. వైస్ ప్రెసిడెంట్ ఈశ్వరరావు, ట్రెజరర్ మురళీకృష్ణ సోహన్, మాలతి, జప్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏలేరు జలాలా విడుదల.





- 3 పేజి తరువాయి

సందర్శించి 1500 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయాలని ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగానే ఏలేరు ప్రధాన కాలువకు స్పిల్ వే రెగ్యులేటర్ ద్వారా ప్రాజెక్ట్ అధికారులు ఏలేరు జలాలను విడుదల చేశారు. కాగా 86.56 మీటర్ల స్థాయిలో టీఎంసీల సామర్థ్యం గల ఏలేరు రిజర్వాయర్లో ప్రస్తుతం 84. 42 మీటర్ల స్థాయిలో 19.91 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నాయి. ఏలేరు ఎగువ ప్రాంతాల నుంచి 5054 క్యూసెక్కుల వరద నీరు ఇన్ఫ్లోస్ గా వచ్చి చేరుతుంది. 1800 క్యూసెక్కులు నీటిని అవుట్ ఫ్లోస్ గా ప్రాజెక్ట్ అధికారులు విడుదల చేస్తున్నారు.

## పంట పొలాలను ముంచుతున్న కొవ్వాడ కాలువ



- 3 పేజి తరువాయి

కాస్త ఎగువ ప్రాంతాన ఉన్న భూముల్లో నీరు కొంత ఇంకడంతో రైతులు దుక్కులు దున్నే ప్రయత్నాలు చేశారు.ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మళ్లీ పొలాలు చెరువులను తలపిస్తున్నాయి.వర్షాకాలం పొడవునా ఇదే పరిస్థితి నెలకొని ఉండడంతో రైతులు కంటతడి పెడుతున్నారు.ప్రతి ఏటా వర్షాకాలంలో పండించే పంటను తాము కోల్పోతున్నామని మంచి పంటలు పండే సారవంతమైన భూమి నీళ్లతో నిండి ఉంటున్నదని గగ్గోలు పెడుతున్నారు.ఈ సమస్యపై ప్రభుత్వం స్పందించి వర్షం తగ్గిన వెంటనే కాలువకు సంబంధించిన పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## జిజిహెచ్ లో ఆర్వో ప్లాంట్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**కాకినాడ పెన్ పవర్ సెప్టెంబర్ 4 :** కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో కోస్టల్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ వారి సౌజన్యంతో గంటకు మూడు వేల లీటర్ల సామర్థ్యం కలిగిన నాలుగు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటుచేయగా వాటిని బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. అదేవిధంగా చెవి, ముక్కు, గొంతు ఓపిలలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఆడియో మీటర్లను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చేవారు మంచినీటికి ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఆ ఇబ్బందులను పూర్తిగా అధిగమించడం జరిగిందన్నారు. వినికిడి లోపం ఉన్నవారికి సదరం సర్టిఫికెట్లు జారీ చేసేందుకు, ఆపరేషన్ ముందు ఆపరేషన్ తర్వాత వినికిడి సామర్థ్యాన్ని పరీక్షించేందుకు వీలు ఈ ఆడియో మీటర్ల ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో ఓపి అవుట్ పేషెంట్ విభాగం తనిఖీ చేశారు. ఔట్ పేషెంట్ విభాగం మరమ్మతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఏపీఎంఎస్ఐడిసి ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సూచించారు..

ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, ఆర్ఎంవో డా.అనిత, కోస్టల్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విధులు మొక్కుబడిగా కాకుండా మనస్ఫూర్తిగా నిర్వహించాలి





### జిల్లా రెవెన్యూ అధికారి డి. తిప్పే నాయక్

**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 4 :**అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలందరినీ తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని , విధులు మొక్కుబడిగా కాకుండా మనస్ఫూర్తిగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి. తిప్పే నాయక్ సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని గౌతమి సమావేశ మందిరంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించవలసిన సేవలు అన్నిటికీ అందించేందుకు సిద్ధంగా ఉందని , ఉద్యోగులు మనస్ఫూర్తిగా పనిచేసి వాటిని ప్రజలకు అందే విధంగా చేయాలని ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులందరూ మనస్ఫూర్తిగా పనిచేసినట్లైతే ప్రజలు ఎవరు ఇబ్బంది పడర ని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి కే . ప్రవీణ మాట్లాడుతూ 1 సెప్టెంబర్ – 2024 నుండి 30 సెప్టెంబర్ – 2024 నెలను పౌష్టికాహార మాసోత్సవంగా, "ప్రతి ఒక్కరికి పౌష్ఠికాహారం ప్రారంభం నుండే సరైన పోషణ" అనే నినాదంతో పలు కార్యక్రమాలు వివిధ శాఖల సమన్వయంతో గ్రామగ్రామాన,పట్టణాల్లో,వార్డుల్లో అలాగే ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ మాసోత్సవ ముఖ్య ఉద్దేశ్యం అన్ని సాంఘిక వర్గాల ప్రజలందరికి సరైన పోషణ, జీవిత కాలంలోని మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత (తల్లి గర్భం దాల్చిన మొదటిరోజు నుండి బిడ్డకు 2 సంవత్సరాలు నిండే వరకు), పోషకాహారం మరియు విద్య , వృద్ధి పర్యవేక్షణ , పరిపూర్ణ కరమైన ఆహారం , రక్తహీనత నివారణ, విరేచనాల నివారణ, మెరుగైన పాలన కోసం సాంకేతికత , పర్యావరణ రక్షణ పరిశుభ్రత,పారిశు ధ్యం పై అవగాహన కల్పించి వారి ప్రవర్తనలో మార్పు తీసుకురావాలన్నారు.

రాష్ట్ర మంతటా ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1 వ తేదీన ప్రారంభించడమైనది .ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం "ప్రతి ఒక్కరికి పౌష్ఠికాహారం ప్రారంభం నుండే సరైన పోషణ" అనే నినాదం తో ప్రజలను చైతన్య వంతులను చేసేందుకు పైన తెలిపిన అంశాలపై రోజు వారీగా వివిధ కార్యక్రమాలను జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాలలో బాగంగా మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆధ్వరంలో వివిధ శాఖల (వైద్య – ఆరోగ్య శాఖ, విద్యా శాఖ మొదలైన ...) సమన్వయంతో జిల్లా స్థాయి లో ప్రోగ్రాం నిర్వహించడమైనది. సదరు ప్రోగ్రాం లో పౌష్టికాహారం వంటలు ప్రదర్శన అంగన్వాడీ పిల్లలచే పోషణ అనే అంశంపై పిల్లలచే లైవ్ ప్రోగ్రామ్ మ అంగన్వాడి పిల్లలు తో వివిధ రకాల పౌష్టికాహారం సంబంధించి పళ్ళు, ఆకుకూరలు మొదలైన ఆకారాలతో ప్రదర్శించడమైనది .హాజరైన గర్భవతులకు 15 మందికి సీమంతలు, ముగ్గురు పిల్లలకి అన్నప్రాసనలు నిర్వహించడమైనది. వంటల ప్రదర్శన చేసినవారికి బహుమతులు అందచేయడం జరిగింది . ప్రోగ్రామ్ ను ఉద్దేశించి సదరు కార్యక్రమానికి హాజరైన అధికారులు అందరు పై అంశాలపై వారి వారి శాఖల ద్వారా అందించే సేవలు యే విధముగా ఉపయోగించుకోవాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీరమణి , డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ మల్లికార్జున రావు,సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. నాగార్జున, డిఐవో శ్రీనివాసు నాయక్,స్వర్ణ లలిత ఎస్సీపీసీఆర్ మెంబర్ కుమారి ఆదిలక్ష్మి, విద్యాశాఖ ఏడి శ్రీరామ్ తదితరులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో జిల్లా లొ గల సి.డి.పి.ఒ లు, సూపర్ వైజర్స్, అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకులు,
ఆశా వర్కర్స్, ఐసిపిఎస్, ఓఎస్సి స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సిపిఎం ఆధ్వర్యంలో సహాయ నిధి వసూలు

ప్రతి ఒక్కరూ స్పందించాలని విజ్ఞప్తి




**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 4 :**విజయవాడ వరద బాధితులకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కాకినాడ జిజిహెచ్ నాన్ స్టాప్ కౌంటర్ వద్ద సహాయ నిధి వసూలు చేసారు.

ఈ సందర్భంగా సిపిఎం నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజు మాట్లాడుతూ విజయవాడ నగరంలో వరద ముంపు ప్రాంతాల పరిస్థితి చాలా దయనీయం గా ఉందన్నారు. ప్రభుత్వం, సంస్థలు ఎంతగా సహాయం చేసినా, ఇంకా సహాయం అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆహారం, మంచినీరు కోసం బాధితుల ఎదురు చూపులు చాలా హృదయవిదారకంగా ఉన్నాయన్నారు. దాతలకు, సేవలకు చిరునామా కాకినాడ నగరమని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ మానవతా హృదయంతో స్పందించి, విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి సహాయ నిధి అందించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకురాలు జి. బేబిరాణి, నగర కన్వీనర్ పలివెల వీరబాబు తో పాటు నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, సిహెచ్. వేణు, సూరిబాబు తో పాటు చంద్రమళ్ళ పద్మ, రమణమ్మ, జ్యోతి, పద్మావతి, అమృత, కుమారస్వామి, ఎ. ఏడుకొండలు, రాజు, నాని, రమేష్, అభ్యుద్, హరనాథ్, జైరాం తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పరామర్శ



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4 :** కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి బొదిరెడ్ల సుబ్బారావు తండ్రి బొదిరెడ్ల తాతారావు మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ బుధవారం కృష్ణవరం గ్రామంలోని బొదిరెడ్ల సుబ్బారావు స్వగృహానికి వచ్చి ఆయన్ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం బొదిరెడ్ల తాతారావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట ఎస్ వి ఎస్ అప్పలరాజు, జంపన రవివర్మ, దేవరపల్లి మూర్తి, పొట్టి శీను ఉన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై బుధవారం జగ్గంపేట పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్నట్లు ఎస్ఐ రఘునాధరావుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.7050 నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

## ఉపాధ్యాయులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 4 :**లయన్స్ క్లబ్ పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విజయరామరాజు జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్, నారాయణ ఇ టెక్నో, ఒలంపియాడ్ స్కూల్ రామారావు పేట సంయుక్తంగా కలసి ట్రస్ట్ హాస్పిటల్ డాక్టర్స్ చే బుధవారం ఉపాధ్యాయులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులందరికీ బిపి షుగర్ కంటి పరీక్షలు ఈసీజీ పరీక్ష నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి 316 బి గవర్నర్ ఈ.వీ.వీ. ఈశ్వర్ కుమార్ డి సి ఎస్ ఆదినారాయణ, ఆర్ సి పద్మ తులసి , జెడ్ సి నమశ్శివాయ, స్టార్స్ ప్రెసిడెంట్, నారాయణ పాఠశాల ప్రిన్సిపల్ షర్మిల , సెక్రటరీ నాగేశ్వరి , ట్రెజరర్ నాగమణి, అడ్మినిస్ట్రేటర్ నాయుడు ,ఇంద్రగంటి శ్రీనివాస్, బిఎస్సార్ మూర్తి , వి నాగిని ఇతర లయన్ మిత్రులు పాల్గొన్నారు.

ఈ నిర్వహణలో ట్రస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ తరఫున ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి సురేష్,ఆఫ్తాల్మాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి ,గైనకాలజిస్ట్ బీ.వీ.దుర్గాదేవి పాల్గొని ఉపాధ్యాయ సిబ్బందికి ఆరోగ్యపరమైన సూచనలను సలహాలను ఇచ్చారు.

## బాధితులకు అండగా ఉందాం..

ఎమ్మెల్యే నల్లమిల్లి...




**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 4:**కృష్ణ, గుంటూరు కు చెందిన ప్రజలు వరద అనే పెద్ద విపత్తులో ఇబ్బందులు పడుతున్నారని వారికి మనందరం అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల, బుడమేరు ముంపు కారణంగా అన్న పానాధులకు నోచుకోని బాధిత కుటుంబాలకు అన్నపానీయాలను పంపే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా బుధవారం అనపర్తి నుంచి బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ నుంచి 5000 మందికి సరిపడే ఆహారపు ప్యాకెట్లు, బలబద్రపురంకు చెందిన శిరిడి సాయిబాబా ట్రస్ట్ నుంచి 2000 మందికి, అలాగే కళ్యాణ వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ నుంచి 2000 మందికి ఆహారపు ప్యాకెట్లను వాహనాలకు రామకృష్ణారెడ్డి జెండా ఊపి బయలుదేర తీశారు. ఆయన మాట్లాడుతూ కష్టాలలో ఉన్న తోటి వారికి సహాయపడటమే ఒక బృహత్తర కార్యక్రమాన్ని విజయవాడ, గుంటూరు నగరాలలో అన్నపానీయాల కోసం ఇబ్బంది పడుతున్న భారీ కోసం దాతలు ముందుకొచ్చి ఈ సహాయం చేయటం అభినందనీయమన్నారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ద్వారా ఈ భోజన పలహార ప్యాకెట్లను విజయవాడ తరలిస్తున్నట్లు ఆయన చెప్పారు. రేపు ఎల్లుండి కూడా రంగంపేట పెదపూడి మండలాల నుంచి కూడా ఈ ఆహార పదార్థాలను తరలించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయా ట్రస్ట్ కు సంబంధించిన దాతలతో పాటు మాజీ ఎంపీపీ కొవ్వూరి పార్వతి, దత్తుడు శ్రీను, అనపర్తి వర్తక సంఘం అధ్యక్షులు వెంకట రామారెడ్డి అధిక సంఖ్యలో ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు

## వరద బాధిత ప్రాంతాలను సందర్శించిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు విజయవాడలోని కృష్ణలంకకు అన్ని తానై కదిలారు.

అక్కడ ఉన్న వరద బాధితులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చెయ్యటమే కాకుండా వాళ్ళకి ఆకలి తీర్చి అన్నగా నిలిచారు. ప్రతి సమస్యపై ఆరాతియ్యటంతో పాటు సీఎం నారా చంద్రబాబు నాయుడుతో ప్రతిరోజు సాయంత్రం వరద ముప్పు ప్రాంతాలపై జరుగుతున్న రివ్యూ మీటింగ్ లో సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్తానంటూ అక్కడ ప్రజలకు హామీ ఇవ్వటం జరిగింది. కొవ్వూరు నియోజకవర్గం నుండి వచ్చి ఇక్కడ ప్రజలకు అండగా నిలబడుతన్న తీరుచూసి అక్కడ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయనతో పాటు అడుగులు వేస్తున్న కొవ్వూరు నియోజకవర్గ యువగళం నాయకులు కాకర్ల సత్యేంద్ర ప్రసాద్ తెలిపారు. నిజమైన ప్రజా ప్రతినిధి అంటే ఇలా ఉంటారని, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతిఒక్క ఎమ్మెల్యే వరద బాధితుల సమస్యలను తమ సమస్యలుగా భావించి పని చేస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారని సత్యేంద్ర అన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుతో కలిసి వరద బాధిత ప్రాంతాలను సందర్శింస్తున్నారని సత్యేంద్ర చెప్పారు.

## విద్యుత్ గతంతో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 4.**మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన ఆవుల వెంకట రామారావు కరెంటు పని చేస్తుండగా ప్రమాదశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు.మృతునికి భార్య,11 నెలల పాప.కుటుంబాన్ని పోషించాల్సిన వ్యక్తిని విద్యుత్ రూపంలో మృతి చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని పరిస్థితి నెలకొన్నది.ఈ విషయం తెలుసుకున్న కృష్ణార్జున ఫౌండేషన్ అధ్యక్షుడు కాకునూరు కృష్ణార్జున రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.బాధిత కుటుంబానికి 3,000 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుంచి మండలంలో ఎవరికి ఏ ఆపద కలిగిన తన శక్తి మేర సహాయం చేస్తున్నాడు.ఈ కార్యక్రమంలో పరిటాల వెంకట్,బాగి నవీను,గొల్ల వెంకన్న పాల్గొన్నారు.

# అధికారులూ... అప్రమత్తంగా ఉండండి....





అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 4:**వరదలతో, వానాలతో పొంగి ప్రవహిస్తున్న సాగునీటి మురుగునీటి కాలువల వలన ప్రజలకు రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ అప్రమత్తం కావాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గ స్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి పంచాయతీ కార్యాలయంలో నాలుగు మండలాల తహసీల్దారులు ఎంపీడీవోలు ఈవో పి ఆర్ అండ్ ఆర్ డి లు ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు డియిల తో సమావేశం నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న మొన్నట్లో అమావాస్య కారణంగా సముద్రం పోటు వలన కాలువలు మురుగు కాలువలు పొంగి ప్రవహించడంతోపాటు వరిచేలు మునిగి పోతున్నాయని ఈ విషయమై రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పారిశుధ్యం కొరవడే ప్రమాదం ఉందని పంచాయతీ అధికారులు పరిశుభ్రత విషయమై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వానలు వరదలు కారణంగా ప్రజల ఆరోగ్యం కూడా ఇబ్బంది పడే అవకాశం ఉందని ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ జలుబు జ్వరం వంటి రోగాల బారిన పడిన ప్రజలకు సత్వరమే వైద్యం అందేటట్టు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రెవెన్యూ అధికారులు నియోజకవర్గంలో ఏ ఇబ్బంది జరిగిన వెంటనే స్పందించే విధంగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అనపర్తి నియోజకవర్గ పంచాయతీరాజ్ అధికారులు డిఇ, నాలుగు మండలాల ఏఈ లతో రామకృష్ణారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ

జిల్లా స్వయం సహాయక సంఘాల మహిళల ఆధ్వర్యంలో

**రావులపాలెం/అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 4:** ఆంధ్రప్రదేశ్ సెర్ఫ్ సీఈవో సూచనల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయల విలువైన 20 వేల బిస్కెట్ ప్యాకెట్లు, 20 వేల వాటర్ బాటిళ్లు (అర లీటర్ ) ను విజయవాడ వరద సహాయ బాధితులకు బుధవారం పంపించడం జరిగిందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పి శివ శంకర ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్లను ప్రత్యేక వాహనం ద్వారా రావులపాలెం నుంచి విజయవాడకు పంపినట్లు పిడి తెలిపారు. ఆపదలో ఉన్న వ్యక్తులకు సహాయం చేయాలన్న ఉన్నతమైన ఆలోచనతో ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించిన స్వయం సహాయ సంఘ మహిళలను, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సమాఖ్య ను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అభినందించారు.




ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ జి సుమలత, జాయింట్ సెక్రెటరీ రాజేశ్వరి, స్త్రీ నిధి డైరెక్టర్ వెంకటలక్ష్మి, డిపిఎం అన్నపూర్ణ, స్త్రీ నిధి ఏజీఎం ప్రసన్నలక్ష్మి, ఏపీ యం లు విశ్వనాధ్ ,అర్జున్ కొత్తపేట మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవాసమితి తాళ్లపూడి మండల అధ్యక్షులుగా నామన బుల్లిరాజు నియామకం

**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి తాళ్లపూడి మండల అధ్యక్షులుగా తూర్పుగోదావరి జిల్లా పెద్దేవం గ్రామానికి చెందిన కాపు నాయకులు నామన బుల్లి రాజును జాతీయ నాయకత్వం ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుల్లి రాజు మాట్లాడుతూ తాళ్లపూడి మండలంలో కాపు సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. తాళ్ళపూడి మండల కాపు నాయకులు, కాపు పెద్దలు, కాపులు బుల్లి రాజును ఈ సందర్భంగా అభినందించారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా వేణుగోపాల్.



**మండపేట.పెన్ పవర్.సెప్టెంబర్ 3 :**మండపేటకు చెందిన సంబర వేణుగోపాల్ కు జిల్లా ఉత్తమ ఉపాద్యాయులుగా ఎంపికయ్యారని మండపేట మండలం విద్యశాఖ అధికారి నాయుడు రామచంద్రరావు తెలిపారు. మండపేట మండలం వెలగతోడు ప్రాథమిక పాఠశాలలో సెకండ్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా సంబర వేణుగోపాల్ పనిచేస్తున్నారు. మండపేటకు చెందిన సంబర ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదగా ఈ అవార్డు అందుకోనున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల్లో ఈ పురస్కారాన్ని ఆయన అందుకుంటారు.

## మండల అధికారులతో - ప్రత్యేక అధికారి సమావేశం




**వై రామవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4 :** వై.రామవరం మండల ప్రత్యేక అధికారి, మండల స్థాయి అధికారులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారిగా ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ చిట్టి బాబు నియమితులయ్యారని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు. మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం అన్ని శాఖల అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడును అని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక అధికారి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరు గ్రామస్థాయి అధికారులు కలిసికట్టుగా పని చేసి మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. వర్షాలు అధికంగా కురుస్తున్న కారణంగా అందరూ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్, వ్యవసాయ అధికారి, ఈవో (పి ఆర్ అండ్ ఆర్ డి ), ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, శ్రీనిధి మేనేజర్,అప్పర్, లోయర్ పార్టీ ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

## చవితి ఉత్సవాల అనుమతులు తప్పనిసరి

**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్-04:**ఈనెల 7వ తేదీన జరగబోయే వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు పోలీసు అనుమతులు తప్పనిసరి అని పెనుగొండ ఎస్సై కే గంగాధర్ బుధవారం తెలిపారు. ప్రభుత్వం ఈ సంవత్సరం ఉత్సవాలు వివరాలు తెలుసుకునేందుకు సింగిల్ విండో విధానాన్ని అమలు చేసిందని తెలిపారు. ఉత్సవాల అనుమతుల కోసం స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కమిటీలను కోరారు. ఉత్సవాలు వల్ల ఎదుటివారికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని తెలిపారు. వినాయక చవితిని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్సై సూచించారు.



## భారీ వర్షాలకు పూరిల్లు నేలమట్టం



**కుక్కునూరు,పెన్ పవర్,సెప్టెంబర్ 3:**భారీ వర్షాలు పేదరికాన్ని అతలాకుతలం చేసింది.శనివారం కురిసిన భారీ వర్షానికి కుక్కునూరు మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన పేరాల లక్ష్మయ్య తండ్రి భైరాగి,మారపాక పెద పున్నయ్యా తండ్రి భూషయ్య అను వారి ఇల్లు శనివారం కురిసిన భారీ వర్షాలకు తమ ఇల్లు నేలమట్టం అయ్యాయని భాదితులు తెలిపారు.అధికారులు పరిశీలించి తమకు న్యాయం చేయాలని భాదితులు వేడుకుంటున్నారు.

## ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న కాకుల మామిడి కాలువ

**వై రామవరం,పెన్ పవర్, సెప్టెంబర్ 4 :** మంగళవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలో ఉన్న కాకుల మామిడి కాలువ ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుందని స్థానికులు తెలిపారు.

మండలంలో బండి గడ్డ,సింగవరం గ్రామాల మధ్య ఉన్న కాకుల మామిడి కాలువ వంతెన పైనుండి ప్రవహిస్తుందని, దీంతో రాకపోకలు స్తంభించి పోయాయని తెలిపారు. అదేవిధంగా మండలంలో ఉన్న పెద్దేరు కూడా ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తుందని తెలిపారు. మంగళవారం రాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకుకురుస్తున్న భారీ వర్షాలకు పిల్ల కాలువలు కూడా పొంగి ప్రవహిస్తున్నాయని తెలిపారు.ఎట్టి పరిస్థితులలోనూ కాలువ దాటవద్దని, అధికారుల ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కాలువ వద్ద సచివాలయం సిబ్బందిని అధికారులు కాపలా పెట్టినా, ఫోటో తీసుకొని వెంటనే వెళ్ళిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి కాలువలు, సెలయేర్లు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహించే సమయంలోనైనా సిబ్బంది కాపలా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.





# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెద్దాపురం సిఐ క్రాంతికుమార్

**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 4 :** సైబర్ నేరాల పట్ల విద్యార్థులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం సిఐ టి. క్రాంతికుమార్ అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక మహారాణి కళాశాలలో విద్యార్థులకు ఆత్మరక్షణ కర్తవ్యం అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ అపరిచితులు పంపే మెస్సేజ్‌లకు రిప్లై ఇవ్వొద్దన్నారు. బ్యాంక్ లావాదేవీలు, పిన్, ఓటిపి,తదితర ఏ నెంబర్లనూ వేరే వారికి తెలియపర్చొద్దన్నారు. బ్యాంకులు గానీ, పనిచేసే కార్యాలయాలు గానీ ఫోన్లో ఎలాంటి సమాచారాన్ని అడగవని, అవసరం అయితే నేరుగా కలవమని చెబుతారని పేర్కొన్నారు. ఫోన్లలో ఏ కొంత సమాచారం ఇచ్చినా అకౌంట్లలోని డబ్బును, మన వ్యక్తిగత సమాచారాన్నీ దొంగిలిస్తారన్నారు. కాబట్టి విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ తమ కుటుంబీకులు, బంధువులు, తెలిసిన వారికి సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని తల్లిదండ్రులకు, అధ్యాపకులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకోవాలని ఆయన సూచించారు. పెద్దాపురం ఎస్ఐ వి. మౌనిక మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచి చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని,




ఏదైనా సమస్య వచ్చినప్పుడు భయపడకుండా ప్రశ్నించడం నేర్చుకోవాలన్నారు. చట్టాలు తెలుసుకుని చదువులో మరింత రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. చట్టాల గురించి తెలుసుకోవటంతో పాటు ప్రజలకు కూడా వివరించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా, వేధించినా వెంటనే తల్లిదండ్రులకు లేదా అధ్యాపకులకు చెప్పాలని, వేధింపులు మరీ ఎక్కువైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై కుల జన గణన చేయాలి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై కుల జన గణన చేయాలి అని సిపిఐ వినోద్ మిశ్రా పార్టీ వ్యవస్థాపక జిల్లా కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు అన్నారు. స్థానిక తాసిలర్ కార్యాలయం వద్ద హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు బహుజన మహాసభ ను జయప్రదం చేయాలని ప్రచార కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును స్వాగతిస్తున్నామని అయితే క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకిస్తూ కుల జన గణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 10వ తారీఖున హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన మహాసభ ఆధ్వర్యంలో జరుగు తెలుగు రాష్ట్రాల సదస్సుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి సోమల కుసల, గిరిజన సంఘం నాయకులు నాగులపల్లి అర్జునుడు మాట్లాడుతూ రిజర్వేషన్లు పొంది అభివృద్ధి చెందిన కుటుంబాలకు రిజర్వేషన్ రద్దుచేసి వెనుకబడ్డ వర్గానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ద్వారా అభివృద్ధి చెందిన కుటుంబాలకే రిజర్వేషన్ ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ సుందరయ్య భవన్ లో జరుగు సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారు వెంకటరమణ, తీగల రాజారావు, నాని శెట్టి పెద్ద సత్తిబాబు, కందుల కృపా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు





**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** ఏలేరు ప్రాజెక్ట్ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం ఆర్డీవో జె. సీతారామారావు అన్నారు.

పెద్దాపురం, కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాల్లోని ఏలేరు పరివాహక ప్రాంతాలను బుధవారం అధికారులతో కలిసి పరిశీలించిన్నట్లు ఆయన తెలిపారు. ఏలేరు ప్రాజెక్టు జలాశయం ప్రస్తుత నీటిమట్టం, పరిసర ప్రాంతాల కాలువల పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నామని, ఏలేరు జలాశయం పరిధిలో కాలువలకు ఎక్కడైనా గండ్లు పడే అవకాశం ఉంటే వెంటనే వాటిని బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఏలేరు ప్రాజెక్టు సామర్థ్యం 24 టీఎంసీలు కాగా ప్రస్తుతం ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు తెలిపారన్నారు. ఏలేరు ప్రాజెక్టు నుంచి 1000 క్యూసెక్కులు నీరు విడుదల చేయడం జరిగిందని, అలాగే ఏలేరు ప్రాజెక్టు నుంచి ప్రతీ రోజు ఎన్ని క్యూసెక్కులు నీరు వదిలేందుకు అవసరమైన షెడ్యూల్ రూపొందించాలని, ప్రాజెక్టు 24 టీఎంసీలు నిండిన తర్వాత ఎంత నీరు వచ్చినా సరే వదిలే ముందు క్రింద ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఏలేరు ప్రాజెక్ట్ పరిధిలో కాలువలకు గండ్లు పడకుండా అత్యవసర పనులు చేపట్టాల్సిన ప్రాంతాలను ఇరిగేషన్ అధికారులు మ్యాప్ లు ద్వారా వివరించినట్లు ఆర్డీవో తెలిపారు.

## కటకంశెట్టి బాబీ ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం 1500 బియ్యం బ్యాగ్ ల పంపిణీ




**కాకినాడ. పెన్ పవర్ సెప్టెంబర్ 4 :**విజయవాడ వరద బాధితుల సహాయార్థం భవానిపురం నందు కాకినాడ రూరల్ టిడిపి సీనియర్ నాయకులు కటకంశెట్టి ప్రభాకర్ (బాబీ) ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న పర్యవేక్షణలో 3 డివిజన్లు నందు సుమారు 1500 మందికి రైస్ బాగ్స్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో స్థానిక తెలుగుదేశం నాయకులు చిన్న సుబయ్య కాకినాడ జిల్లా కార్యదర్శి కౌజు నెహ్రూ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల అప్పారావు కరప మండల మాజీ ఎంపీపీ గుల్ళిపల్లి శ్రీనివాసరావు రూరల్ మండల%శీ% మాజీ జడ్పిటిసి కాకరపల్లి సత్యవతి చలపతిరావు లోవరాజు జిల్లా మాజీ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి జిల్లా మహిళా కార్యదర్శి కంచుమర్తి లావణ్య జనసేన వీరమహిళ మమ్మిడి పుష్పలత కరప మండల రైతు విభాగం మార్కండేయలు గైగోలుపాడు తెలుగుదేశం నాయకులు పాలిక నాగరాజు వాసంశెట్టి మురళీకృష్ణ మందరపు చిట్టిబాబు యూత్ ప్రెసిడెంట్ కృష్ణకాంత్ కాకినాడ రూరల్ తెలుగు యువత పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు పురస్కారాలు










**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గానూ పెద్దాపురం మండలంలో నలుగురు ఉపాధ్యాయులు పురస్కారాలను అందుకొనున్నట్లు మండల విద్యాశాఖాధికారులు ఇ. ప్రభాకరశర్మ, చౌదరి తెలిపారు. పెద్దాపురం పట్టణంలోని విట్టికర్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి, మండల పరిధిలోని చదలాడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు ఎన్. సూర్య శ్రీనివాసరావు, రాయభూపాలపట్నం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు దువ్వూరి అన్నపూర్ణ, ఉలిమేశ్వరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గుండాబత్తుల గంగాధర్ లు ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్నట్లు తెలిపారు.

# ఏలేరు కాలువలు పరిశీలన

**పెద్దాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** మండల పరిధిలోని పాత పెద్దాపురం, కాండ్రకోట, మర్లావ కట్టమూరు, వడ్లమూరు, గ్రామాల్లోని ఏలేరు కాలువలను తహసీల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏలేరు జలాశయం ప్రస్తుత నీటిమట్టం, కాలువలు పరిస్థితి, తదితర వివరాలను ఇరిగేషన్ ఎఇ పి. వీరబాబును అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.



## జాతీయస్థాయి గణిత మెంటార్ గా సాయి రామకృష్ణ ఎంపిక



**పెద్దాపురం / సామర్లకోట, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** గణితతోటలో గుభాళిస్తున్న అంకెల మాంత్రికుడు తోటకూర సాయిరామకృష్ణ జాతీయ స్థాయిగణిత మెంటార్ గా ఎంపికయ్యారు. ఆయన చేతిలో అంకెలు అందంగా ఒదిగి అవసరానికి తగ్గట్టు మ్యాజిక్ ను సృష్టిస్తాయి. గణితమంటే గజ గజ ఒణికిపోయే విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి గణిత బోధనే వృత్తిగా, ప్రవృత్తిగా గత 40 సంవత్సరాలుగా గణిత సేద్యం చేస్తూ ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలుపుతున్న సాయిరామకృష్ణ గురించి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రత్యేక కథనం..

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామర్లకోట పట్టణంలోని స్థానిక అయోధ్యరామపురంలో గల పిఎంశ్రీ మున్సిపల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్ సిటిఇ) గణిత బోధనకు గాను జాతీయ మెంటర్ గా ఎంపిక చేసింది. ఈ మేరకు ఆయనకు నేషనల్ మిషన్ ఫర్ మెంటరింగ్ లో సేవలందించాల్సిందిగా కన్వీనర్ అభిమన్యు యాదవ్ నుంచి ఉత్తర్వులను అందుకొన్నారు. ఎన్ఇపి 2020 కి అనుగుణంగా జాతీయస్థాయిలో పాఠశాల ఉపాధ్యాయులకు బోధనలో నూతన పద్ధతులతో పాటు గణిత అంశాలపై గైడెన్స్ ఇచ్చేందుకు మెంటార్ గా గుర్తింపు పొందడం పట్ల సాయిరామకృష్ణ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియచేశారు. సామర్లకోట మండలంలో పెదబ్రహ్మదేవం గ్రామంలో జన్మించిన సాయి రామకృష్ణ 1984 లో సామర్లకోట మున్సిపాలిటీ లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా చేరి, అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం మున్సిపల్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. 2002లో జిల్లా ఉత్తమ సర్వీస్ అవార్డు, 2003 లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. అలాగే 2004లో నాటి ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు 2015లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డున రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా అందుకొన్నారు. 2018 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా స్టేట్ ఎక్సలెన్స్ అవార్డు ద్వారా గుర్తింపు పొందారు. నిరంతర విద్యార్థిగా,




గణిత అవధానిగా రాణిస్తున్న సాయి రామకృష్ణ విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయాన్ని పోగొట్టి ఆసక్తి కలిగించడానికి స్వయంగా అనేక కృత్యాలను రూపొందించి దేశవ్యాప్తంగా 500కి పైగా మ్యాథ్స్ షో ల ద్వారా కృషి చేశారు. మ్యాజిక్ చదరాల రూపకల్పనలోనూ, మ్యాథ్స్ గార్డెన్ వాట్స్ ఆప్ గ్రూప్ నిర్వహణ ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందారు. అంకెలతో అలవోకగా సందర్భానికి తగ్గట్టు గణితపరంగా అన్వయించడంలో ఆయన అందే వేసిన చేయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక స్థాయి గణిత పాఠ్య పుస్తకాల రచయిత గాను, పదో తరగతికి ప్రస్తుత ఓపెన్ స్కూల్ గణిత పాఠ్య పుస్తక రచయిత గాను జిల్లా అధికారుల ప్రోత్సాహంతో సేవలందించారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ గా, ప్రశ్న పత్రాల రూపకల్పన, గణిత మోడల్స్, మాడ్యూల్స్ రచనలోనూ గుర్తింపు పొందారు. జిల్లాకు చెందిన సాయిరామకృష్ణ జాతీయ మెంటార్ గా ఎంపిక కావడం పట్ల రీజినల్ జాయింట్ డైరెక్టర్ జి. నాగమణి, జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ , ఉప విద్యాశాఖాధికారి కె. వెంకటేశ్వరరావు, డిసియిబి సెక్రటరీ ఎం. వెంకట్రావు, ఎంఈఓలు వై.వి. శివరామకృష్ణయ్య, పి. పుల్లయ్య, తదితరులు సాయిరామకృష్ణను ఈసందర్భంగా అభినందించారు.



## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను అభినందించిన ఎంఈఓలు







**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**తూర్పుగోదావరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా తాళ్లపూడి మండలం నుండి పెద్దేవం జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం సిహెచ్.నాగేంద్రరావు, అన్నదేవరపేట జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం డి.పద్మ సుజాత, వేగేశ్వరపురం జిల్లా పరిషత్ హైస్కూల్ బయాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ పి.సుభాషిణి ఎంపికయ్యారని ఎంఈఓలు సిహెచ్.బాలామణి, నెహ్రూలు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు తూర్పుగోదావరి జిల్లా ఏపీటీఎఫ్ పక్షాన అధ్యక్షులు డి.దుర్గారావు, ప్రధాన కార్యదర్శి పి.సువర్ణరాజు, తాళ్లపూడి అధ్యక్షులు పి.రఘువీర శాస్త్రి, ప్రధాన కార్యదర్శి వై.శంకరం, నాని, రాజారత్నం, కనక దుర్గ, కృష్ణ మోహన్, రాజు, ప్రసాదరావు, పద్మశ్రీ మణి, మూర్తి తదితరులు అభినందనలు తెలిపారు.

## పొలం పిలుస్తుంది రా పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే, ఎంపీ






**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4:** జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో బుధవారం పొలం పిలుస్తుంది రా పోస్టర్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే ఉద్దేశంతో వ్యవసాయ రంగానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ పలు రాజకీయ అంశాలపై చర్చించారు. జ్యోతుల నెహ్రూ తో కలిసి జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. అనంతరం ఎమ్మెల్యేకు ఎంపీ జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జాస్తి వసంత్, దాపర్తి సీతారామయ్య, ఉలిసి అయిరాజు, పాలిశెట్టి సతీష్, మరిసే రామకృష్ణ, మొగిలి గంగాధర్, సింగూలూరి రాందీపు, దొడ్డ శ్రీను, తాళ్లూరు రామిరెడ్డి, పీలా మహేష్, రాయి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఓడలరేవు లో కలెక్టర్ పర్యటన



**అల్లవరం,పెన్ పవర్ సెప్టెంబర్ 04:**ఓడరేవు ఫిష్ లాండింగ్ కేంద్రంలో పూర్తి సౌకర్యాలు కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గోదావరి వరదలు,భారీ వర్షాలను ఎదుర్కునే సన్నద్ధత ను పరిశీలించడానికి అల్లవరం మండలంలో పర్యటించారు. మొదటగా ఆయన ఓడలరేవు ఫిష్ లాండింగ్ కేంద్రాన్ని సందర్శించి మత్స్యకారులకు అవసరమయ్యే వేలం పాట గది (ఆక్షన్ హాల్) , వలలు అల్లుకునే గదులను (నెట్ మెండింగ్ హాల్) ఎప్పుడు నిర్మిస్తారనే అనే అంశంపై ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ అయిన హెడ్ వర్క్స్ అధికారులను ఆరా తీశారు. ఫిష్ లాండింగ్ కేంద్రంలో జెట్టి నిర్మాణం పూర్తయిందని మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్కు తెలిపారు. త్వరలో మిగిలిన సౌకర్యాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కలెక్టర్ వరదల సమయంలో ముంపు సమస్యకు కారణం అవుతున్న గోడితిప్ప శివారు గోపాయలంక లో కుమ్మరి కాలువ డ్రైన్ న్ పైనున్న అవుట్ ఫాల్ స్లుయిజ్ ను పరిశీలించారు. అవుట్ ఫాల్ స్లుయిజ్ లో ఉన్న 8 షట్టర్లకు మరమ్మత్తులు చేయాల్సి ఉందని ఒక షట్టర్ పూర్తిగా దెబ్బతిందని అధికారులు కలెక్టర్కు తెలిపారు. పాడైన షట్టర్ల స్థానంలో కొత్త షటర్లు ఏర్పాటు చేసి రైతులకు సమీప గ్రామాలకు ముంపు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవుట్ ఫాల్ స్లుయిజ్ కొత్త తలుపులు ఏర్పరచడానికి 80 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని అధికారులు కలెక్టర్కు తెలిపారు. గోదావరి నదికి వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో కలెక్టర్ అల్లవరం మండలంలోని డ్రైన్ లు అవుట్ ఫాల్ స్లుయిజ్ లను అధికారులతో కలిసి పరిశీలించారు.డ్రైన్లు గోదావరి నదిలో కలిసే ప్రాంతాల వద్ద చెత్తాచెదారాల వల్ల నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి పంట పొలాలు ముంపుకు గురవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అల్లవరం ఎమ్మార్వో యస్ వి యస్ నరసింహారావు, అల్లవరం ఎంపీడీవో కృష్ణమోహన్, ఓడల రేవు సర్పంచి మల్లాడి మంగాయమ్మ ఇరిగేషన్ డ్రైనేజ్ హెడ్ వర్క్స్ అధికారులు , సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు బిర్యానీ ప్యాకెట్లు పంపించిన సబ్ కలెక్టర్ శ్రీవాత్సవ్



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాళ్ళపూడి తాహసిల్దార్ వారి కార్యాలయం ద్వారా దాతలు ఠాగూర్ ఫ్యాక్టరీ యాజమాన్యం 40000 రూపాయలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సింహాద్రి జనార్దనరావు 10000 రూపాయలు, తెలుగుదేశం పార్టీ నాయకులు నామన పరమేశ్వరరావు 10000, కొప్పాక కోట్నీష్ 10000 ఆర్థిక సహాయంతో, రెవెన్యూ ఉద్యోగుల సహాయ సహకారముతో 2500 బిర్యాని ప్యాకెట్లు తయారు చేసి విజయవాడ పంపించినట్లు తహసీల్దార్ బీ.రవీంద్రనాథ్ తెలిపారు. సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ జెండా ఊపి ఆహార పొట్లాల వాహనం ను విజయవాడకు పంపించారు. ఉదయం నుండి బోజన తయారీలో నిమగ్నమైన డి.టీ భారతి, ఆర్.ఐ కిషోర్ లను అశుతోష్ శ్రీవాత్సవ్, తహసీల్దార్ అభినందించారు. గ్రామ రెవెన్యూ అధికారులు కావూరి నాగేశ్వరరావు, సంజీవరావు, ప్రవీణ్, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొని భోజన తయారీలో భాగమయ్యారు.

## ఉరేసుకొని వివాహిత మృతి

**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4 :** ఉరేసుకుని వివాహత మృతి చెందిన సంఘటన జగ్గంపేటలో బుధవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి జగ్గంపేట ఎస్సై రఘునాథరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగ్గంపేట మండలం బలబద్రపురం గ్రామానికి చెందిన ముద్దాడ దుర్గాప్రసాద్, జ్యోతికి 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారు గత కొంతకాలంగా జగ్గంపేటలో నివాసం ఉంటున్నారు. అయితే బుధవారం మధ్యాహ్నం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో మన స్థాపానికి చెందిన జ్యోతి ఫ్యాన్ కి ఉరేసుకుని చనిపోయింది. దీనిపై జగ్గంపేట ఎస్సై రఘునాథరావు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వరద బాధితులకు ఆదర్శ చిరు సహాయం





● ఆహార పొట్లాలు సరఫరా

**గంగవరం/ గోకవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 4:**విజయవాడ వరద బాధితుల సహాయార్థం గోకవరం మండలం కొత్తపల్లి ఆదర్శ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఛైర్మన్ కనకరాజు ఆధ్వర్యంలో సుమారు 500 ఆహారం పొట్లాలను రెవెన్యూ సిబ్బందికి అప్పగించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఛైర్మన్ కనకరాజు కార్యదర్శి నాగమణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధ రావు ,వైస్ ప్రిన్సిపాల్ సుజని, కళాశాల కోఆర్డినేటర్ శ్రీనివాస్ ,డైరెక్టర్లు హారిక ,సంతోష్ , ప్రవళిక ,సంతోష్ ఆదర్శ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి: కలెక్టర్ నాగరాణి





● రానున్న రెండు రోజుల్లో వర్షాలపై అధికారులతో సమీక్ష

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -4:**అల్పపీడన ప్రభావంతో రాగల రెండు రోజుల్లో వర్షాలు వరదలను ఎదుర్కొనే దిశగా ముందుగా ప్రాణాలకు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో బుధవారం రానున్న రెండు రోజుల్లో వర్షాలపై సంబంధిత అధికారులు, జేసి టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి సమీక్ష సమావేశం నిర్వహించారు. రోజుల్లో ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. గట్లు బలహీనంగా ఉన్న ప్రదేశాలను గుర్తించి పటిష్ట పరచడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. తూడు, కిక్కిస తొలగింపు పనులను వేగవంతం చేయాలన్నారు. ఏఈ లు క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. గట్ల బలహీనతపై ఏదైనా సమాచారం అందితే వెంటనే అక్కడకు చేరుకునేలా ఉండాలన్నారు. అవసరమైన మెటీరియల్ ను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పౌరసరఫరాల అధికారులు కొవ్వొత్తులు, అగ్గి పెట్టెలు పెద్ద ఎత్తున సరఫరా చేసే వెండర్స్ ను గుర్తించి సిద్ధంగా ఉండాలన్నారు. నిత్యవసర వస్తువులు పిడిఎస్ పాయింట్లు కూడా స్టాక్ నిల్వ ఉంచుకోవాలని సూచించారు. మండల స్థాయి అధికారులు అప్రమత్తతోపాటు మిల్క్, తదితర సామాగ్రిని యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. పంచాయతీల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య లోపం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. త్రాగునీటి పైప్ లైన్స్ లో డ్రెయిన్ నీరు కలవకుండా జాగ్రత్త తీసుకోవాలని, లీకేజీలను గుర్తించి వెంటనే కట్టడి చేయాలన్నారు. క్లోరినేషన్ చేయకుండా ఎట్టి పరిస్థితుల్లో తాగునీటిని సరఫరా చేయకూడదని ఆదేశించారు. మెట్లు లేని ఓ హెచ్ ఆర్ ఎస్ ట్యాంకులను గుర్తించి పంచాయతీ నిధులతో వెంటనే మెట్లను ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ ప్రాంతాల్లో రోడ్లపై పెద్ద పెద్ద గుంటలలో నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి వెంటనే నీరు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో జ్వరాలు విజృంభించడానికి పారిశుద్ధ్య లోపం ఒక కారణంగా ఉండకుండా మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను డిపిఓ, డి ఎల్ డి ఓ లు పర్యవేక్షించాలని ఆదేశించారు. జ్వరాలు దేని కారణంగా వస్తున్నాయి, వీటి కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా డి ఎం అండ్ హెచ్ ఓ పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. మనం చేసే వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా ఉండాలని, ప్రస్తుత పరిస్థితుల్లో జ్వరాలకు గల కారణాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఐఇసి కార్యక్రమాలపై వైద్యాధికారులు పెద్ద ఎత్తున అవగాహన ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్క అధికారి, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలోనే ఉండాలని ఆదేశించారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్స్, బ్లౌజులు, షూస్ ఇవ్వాలని సూచించారు. పంట పొలాల్లో ఇప్పటికే నిలిచి ఉన్న నీరును తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. కాళ్ళ మండలంలో, నరసాపురం మండలంలోని మల్లవరం, కొప్పర్రు ల వద్ద డ్రైన్లు ఆక్రమణలకుగురై నిడివి తగ్గడంతో నీటి ప్రవాహం సాఫీగా జరగడంలేదని, దీని కారణంగా పంట పొలాలకు ఇబ్బంది ఎదురవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి సమావేశంలో తెలిపారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇనామియాకోడు టెండర్లు పూర్తిచేసి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. విద్యుత్ వైర్లు కారణంగా ఎక్కడ ప్రమాదాలు జరగకూడదని, వేలాడుతున్న వైర్లను, ట్రాన్స్ఫార్మర్లను ఒకసారి తనిఖీ చేసి ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సరి చేయాలి అన్నారు. విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఎదురైనప్పుడు అన్ని విధాల సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పకృతి వైపరీత్యాల సందర్భంలో విద్యుత్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని, అవకాశం ఉన్నవారు సోలార్ విద్యుత్తును అమర్చుకుంటే ఇబ్బంది ఉండదని ఈ సందర్భంగా సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఆకస్మికంగా ఏర్పడే పరిస్థితులను ఎదుర్కొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, తాడేపల్లిగూడెం ఇన్చార్జి ఆర్డీవో మరియు కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, నరసాపురం ఆర్డీవో మరియు భీమవరం ఇన్చార్జ్ ఆర్డీవో ఎం. అచ్యుత్ ఆనంద్, సిపిఓ ఎం.మోహనరావు, డిపిఓ విక్టర్, డి ఎం %డ% హెచ్ ఓ డాక్టర్ డి.మహేశ్వరరావు, డి సి హెచ్ ఎస్ సూర్యనారాయణ, జిల్లా ఇరిగేషన్ అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, ఐ సి డి ఎస్ పి.డి బి.సుజాత రాణి, ఇండస్ట్రీస్ అధికారి యు.మంగపతి రావు, జిల్లా అభివృద్ధి అధికారి డా. కేసిహెచ్ అప్పారావు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా మత్స్యశాఖ అధికారి ప్రసాద్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలి: కలెక్టర్ నాగరాణి

ఐదు వేల మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -4:**పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.భీమవరంలో బుధవారం శ్రీభగవాన్ ప్లాజా వద్ద జైత్ర బిజినెస్ సొల్యూషన్స్ (భీమవరం డాట్ కామ్), వెస్ట్ బెర్రీ స్కూల్, శ్రీ భగవాన్ ట్రేడర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 5 వేలు మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు, జెసి రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని, వారి చేతులమీదుగా పట్టణ ప్రజలు, విద్యార్థులకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఆధ్వరంలో చేపట్టిన మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ అభినందనీయమన్నారు. ప్రస్తుతం కాలుష్య వాతావరణంలో మనిషి జీవిస్తున్నాడని, శబ్ద, జల, వాయు కాలుష్యాలతో అంతుపట్టని వ్యాధులు సంక్రమిస్తున్నాయన్నారు. వినాయక చవితి పూజలో మట్టి విగ్రహాలతోనే పూజించి పర్యావరాన్ని కాపాడాలని అన్నారు. పర్యావరణానికి ముప్పు రాకుండా వినాయకుని పండగ భక్తి శ్రద్ధలతో చేసుకోవాలని అన్నారు. రంగులు వేసిన విగ్రహాలు వలన పర్యావరణం దెబ్బతింటుందని పిల్లలందరూ అవగాహన చేసుకుని పర్యావరణానికి మంచి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.భీమవరం నియోజకవర్గ శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భారతీయులందరూ సంప్రదాయంగా జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి అని, ఆ చవితి వేడుకలకు వేలాది మట్టి విగ్రహాలను ఉచితంగా అందించడం గొప్ప విశేషమని అన్నారు. గత 11 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు సుబ్బరాజును ఎమ్మెల్యే అభినందించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. మట్టి విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం.. అనే నినాదంతో ప్రతిఒక్కరు ముందుకు సాగాలని అన్నారు.వెస్ట్ బెర్రీ స్కూల్ డైరెక్టర్ నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, శ్రీభగవాన్ ట్రేడర్స్ నడింపల్లి వెంకట రామరాజు, గాదిరాజు సుబ్బరాజు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ వినాయక చవితి పండుగను మట్టి విగ్రహాలతోనే చేయాలనీ, మన పర్యావరణాన్ని మనమే రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలిదిండి బలరామరాజు, ది భీమవరం ఆక్వా డీలర్స్ అసోసియేషన్ కార్యదర్శి వేగేశ్న రమేష్ రాజు, ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మంతెన రామ్ కుమార్ రాజు, పేరిచర్ల లక్ష్మణ వర్మ, ఆశా కిరణ్, వెస్ట్ బెర్రీ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలి: జడ్పిటిసి పెద్దిరాజు




పోడూరులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం




**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -4:** ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని జడ్పిటిసి సభ్యుడు గుంటూరి పెద్దిరాజు సూచించారు. పోడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. అధికారులు ఆయా శాఖల పనితీరు, అమలు చేసే పథకాలు, జరుగుతున్న పనుల వివరాలను సభ్యులకు వివరించారు. గ్రామాల్లో పలు సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గుంటూరి పెద్దిరాజు మాట్లాడుతూ పోడూరు మండలంలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణలపై సింహభాగం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటిని పూర్తిస్థాయిలో పరిశీలిస్తే గ్రామాల్లో అభివృద్ధి జరిగినట్లేనని వివరించారు. ఏ ప్రభుత్వమైనా ప్రజల చేత ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు పరిష్కరించడమే వారి బాధ్యత అన్నారు. అధికారులతో కలిసి పనిచేస్తే పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. ఒక మెట్టు తగ్గి ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపినప్పుడే మనకు ఇచ్చిన పదవికి బాధ్యతలు పూర్తిస్థాయిలో న్యాయం చేసినట్లు అవుతుందని, ప్రతి ప్రజా ప్రతినిధి ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో డి. సుహాసిని, తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్, ఆర్ఐ కందుల రాంబాబు, వైస్ ఎంపీపీలు ఇందుకూరి సీతారామరాజు, జ.సత్యనారాయణ, ఈఓపిఆర్డి మూర్తిరాజు, వివిధ శాఖల మండల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలవడం అభినందనీయం: కలెక్టర్ నాగరాణి




● జిల్లా సిపిఓ కార్యాలయం అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు రూ.1.21 లక్షల విరాళం,.హైదరాబాద్ ఐసిటి రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ సాగిరాజు వెంకట సత్యనారాయణ రాజ రూ. 50 వేల సాయం

**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -4:** విపత్కర పరిస్థితుల్లో వరద బాధితులకు అండగా అండగా నిలవడం అభినందనీయమని, విపత్కర పరిస్థితుల్లో పెద్ద మనసు చాటుకున్న వారు ధన్యులని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశం అందరం నందు జిల్లా ముఖ్య ప్రణాళిక కార్యాలయం అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ ను కలిసి వరద బాధితుల సహాయార్థం రూ. 1.21 లక్షలు చెక్కును సిపిఓ ఎం.మోహన్ రావు చేతుల మీదుగా అందజేయగా, అలాగే ఉండి మండలం కలిగొట్ల గ్రామం నివాసి హైదరాబాదు ఐఐసీటీలో పనిచేస్తూ రిటైర్డ్ అయిన విశ్రాంత ఉద్యోగి సాగిరాజు వెంకట సత్యనారాయణ రాజు వారు దాచుకున్న సేవింగ్స్ నుండి రూ.50 వేల చెక్కును జిల్లా కలెక్టర్ చాంబర్ నందు అందజేశారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ రాహుల్ కుమార్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ విజయవాడ ఎదుర్కొంటున్న అకాల వరదలకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో సహాయం చేయడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. ఎదుటివారు ఆపదలో ఉన్నప్పుడు స్వచ్ఛందంగా సహాయాన్ని అందించడంలో వీరి చొరవ ప్రశంసనీయమన్నారు. చెక్కులను అందజేసిన వారికి వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంలో సిపిఓ కార్యాలయం అధికారులు, సిబ్బంది, సాగిరాజు వెంకట సత్యనారాయ రాజులు మాట్లాడుతూ ఆపత్కాలిక సమయంలో సాయం అందించడం ప్రతి ఒక్కరి ధర్మం అన్నారు.ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయ భాస్కరరావు, సిపిఓ ఎం.మోహన్ రావు, సిపిఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఆరుగురు ఎంపిక



**పెనుమంట్ర, పెన్ పవర్,సెప్టెంబర్-04:**మండలంలోని ఆరుగురు ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి ఉంగరాల నాగేశ్వరరావు బుధవారం విలేకరులకు తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని ఆలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సుబ్బారావు, మాముదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి హరిబాబు, మల్లిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ కే సాయి రెడ్డి, వనంపల్లి మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు కే నిర్మల, వెలగలేరు మండల పరిషత్ పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ, పెనుమంట్ర మండల పరిషత్ పాఠశాల (ఆర్) సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు సిహెచ్ హరి రాజా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు తెలిపారు. వీరందరూ నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకోనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఈ ఆరుగురు.ఉపాధ్యాయులకు తోటి ఉపాధ్యాయులు విద్యాశాఖ శుభాకాంక్షలు తెలియజేసింది.

# కోడిపందాలపై దాడి.. పదిమంది అరెస్ట్




**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4 :** జగ్గంపేట మండలం మామిడాడ, నరేంద్రపట్నం మధ్య అటవీ ప్రాంతంలో కోడిపందాల పై పోలీసులు మంగళవారం రాత్రి దాడి చేశారు. దీనిపై బుధవారం ఉదయం జగ్గంపేట ఎస్సై రఘునాథరావు మీడియాతో మాట్లాడారు. ఈ దాడిలో పదిమంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నామని, వారి వద్ద నుంచి రూ.78వేలు నగదు, రెండు కోళ్ళు, రెండు కోడి కత్తులు స్వాధీనపరుచుకున్నామన్నారు. దీనిపై కేసు నమోదు చేశామని కోర్ట్ లో హాజరు పరుస్తామని తెలిపారు.

# మహేంద్రవాడలో కొబ్బరి చెట్లు నరికిన వారిపై కేసు నమోదు..



**అనపర్తి,పెన్ పవర్,సెప్టెంబర్ 4:**అనపర్తి మండలం మహేంద్రవాడలో ప్రభుత్వ పుంతలో ఉన్న ఆదాయం వస్తున్న 32 కొబ్బరి చెట్లను నరికిన, నరికించిన వారిపై అనపర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. అనపర్తి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మహేంద్రవాడ గ్రామ పంచాయతీకి సంబందించిన రాయవరం రోడ్డులో వున్న తూర్పు పుంతలో 210/8 మరియు 211/7 సర్వే నెం. లో కాలిదారి ఉన్నది. దీనిలో కొబ్బరిచెట్లు కలవు. వాటిని గత నెలలో గుర్తు తెలియని వ్యక్తులు నరికిపోయినట్లుగా స్థానిక పంచాయతీకి సమాచారం అందింది. దీనిపై సెక్రటరీ విచారించగా చెట్లు కొప్పవరానికి చెందిన చెట్లు తొలగించు కార్మికుడిచే 32 కొబ్బరిచెట్లు తొలగించియున్నారు అని, ఆ
చెట్లును మూడు భాగాలుగా చేసి అవి నరికిన ప్రదేశంలో ఉంచి వెళ్లి పోయినట్లుగా గుర్తించారు. అప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బంది వెళ్లి పరిశీలించగా అక్కడ చెట్లు తొలగించి ఉన్నాయని నిర్ధారించడమైనది. ఆ సమయం లో గ్రామ పంచాయతీ వారు విచారణ చేయగా ఇందలి చెట్లు కొప్పవరం గ్రామ కాపురస్తుడు అయిన పోతురాజు వెంకన్న జూలై నెలలో దపదపాలుగా చెట్లు కొట్టినట్లుగా పరిసరాల రైతులు తెలిపారు. పోతురాజు వెంకన్నను విచారించగా భాగంగా వైజాగ్ లో నివాసముంటున్న
తేతలి రామా రెడ్డి తొలగించమన్నారని
మహేంద్రవాడ కు చెందిన సబ్బెళ్ల వెంకట రెడ్డి (నూనె మిల్లు కొండ) సబ్బెళ్ల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి దగ్గరుండి కొట్టించారని చెప్పారు. తేతలి రామా రెడ్డిని సంబంధం ఉన్న వారిని విచారించగా మేమే కొట్టించామని ఒప్పుకున్నారు. ప్రభుత్వ స్థలంలో ఆదాయంలో ఉన్న చెట్లును నరికి పర్యావరణానికి హాని కలిగించిన వారిపై తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నామని సెక్రెటరీ ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు.

# ఇద్దరి ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారాలు




**కాజులూరు,పెన్‌పవర్,సెప్టెంబర్4:**మండల పరిధిలోని కాజులూరు ఉన్నత పాఠశాలనుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా కాజులూరు జిల్లాపరిషత్ హైస్కూల్ నుంచి ఇద్దరి ఉపాధ్యాయులను జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులకు ఎంపికచేశారు.పంపన కృష్ణమూర్తి కాజులూరు మండలంలోని కుయ్యేరు గ్రామానికి చెందినవారు.ప్రస్తుతం మండలంలోపలు పాఠశాలల్లో పనిచేస్తూ కాజులూరు హెచ్ఎంగా పనిచేస్తున్నారు.అలాగే కరప మండలానికి చెందిన చింతా నారాయణ మూర్తి వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయునిగా పనిచేశారు.వీరిద్దరూ కాజులూరు హైస్కూల్లో పనిచేస్తూ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం విశేషం.ఒకే పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరి ఉపాధ్యాయులు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయపురస్కారాలు అందుకోవడం అభినందనీయం అన్నారు.ఈమేరకు బుధవారం మండల విద్యాశాఖ అధికారులు ఎస్.డేవిడ్,పి.జాన్ ,పాఠశాల యాజమాన్యకమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు,స్కూల్ ఉపాధ్యాయబృందం గ్రామస్తులు వారిరువుర్ని అభినందించారు.పంపన కృష్ణమూర్తి 1998లో స్వంత గ్రామంలోనే పారాటీచర్‌గా ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించారు.అనంతరం 2000 సంవత్సరంలో స్కూల్ అసిస్టెంట్‌గాను,ఎస్జీటీగాను ఒకే సారి ఎంపికైయ్యారు.నాటి నుంచి 19 ఏళ్ళపాటు స్కూల్ అసిస్టెంట్‌గా కొనసాగుతూ ,ఎక్కువ కాలం జాజులూరు జడ్పీపాఠశాలలోనే ఆయన సర్వీస్ అందించడం జరిగిందన్నారు. ఎమ్మార్పీ,డీఆర్పీ,స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా పనిచేశారు.2019లోగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా మళ్లీ కాజులూరు పాఠశాలకు తిరగిరావడం జరిగిందన్నారు.నాటి నుంచి పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధిచేయడంతోపాటు, జిల్లాలోనే కాజులూరును ఒక ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దిన ఘనత పంపనదే అని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు.డీఈవో,డివైఈవో లు పాఠశాలను తనిఖీచేసిన సందర్భంలో పంపన కృష్ణమూర్తిని ప్రశంచడం జరిగిందన్నారు.కరప గ్రామ వాసి అయిన చింతా నారాయణ మూర్తి 2002 లో విద్యా వాలంటీర్ గా విద్యాశాలఖలో అరంగేట్రం చేశారు. నాలుగు సంవత్సరాల పాటు కరప ఉన్నత పాఠశాల లో పనిచేసి,2005 లో శంఖవరం శ్రీ పర్వత సత్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్తి స్థాయి ఉపాధ్యాయవృత్తిని చేపట్టారు.2009 లో పబ్బినీడి పాపారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురజనాపల్లి లోనూ, 2017 లో మళ్లీ శంఖవరం ఉన్నత పాఠశాల లోనే పనిచేసి 2023 లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు లో జాయిన్ అయ్యారు. ఈ 19 ఏళ్ల సర్వీస్ లో అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయి స్థాయికి తీసుకెల్లడం జరిగిందన్నారు. అనేక మంది విద్యార్థులు జాతీయ ఉపకార వేతన పరీక్ష స్కాలర్ షిప్ సాధించేలా చేయడం జరిగిందని ఆయన వివరించారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయుడైనా, ప్రవృత్తి రీత్యా సంఘ సేవకుడి గా తన మాతృమూర్తి చింతా చంద్రావతి పేరు మీదుగా అనేక సేవాకార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు, ఎంతో మంది ఆకలితీర్చడంలో ఆయన ముందుండేవారన్నారు.అంతేకాక చింతా 19 సార్లు రక్తదానం చేయడం జరిగిందన్నారు.వీరిద్దరు ఒక వైపు విద్యార్థులకు విద్యాపాఠవాలు వృత్తిని కొనసాగిస్తూనే,మరోవైపు రాష్ట్ర,జిల్లాస్థాయిలో అనేక సేవలు అందించినందుకుగాను ఉత్తమ పురస్కారాలు అందుకోవడం జరిగిందని రాజకీయనేతలు,తోటి ఉపాధ్యాయులు వారిని అభిందించారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా విశ్వనాధుని రామోజీరావు



**పోడూరు, పెన్ పవర్, సెప్టెంబర్ -4:** ఏలూరు జిల్లా: కైకలూరు మండలం, గోనెపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న విశ్వనాధుని రామోజీరావు 2024 సంవత్సరానికి గాను ఏలూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు.2010 నవంబరు 06 తేదీన చాట్రాయి మండలం యర్రావారిగూడెం ప్రాథమిక పాఠశాల నుండి పదవి బాధ్యతలు ప్రారంభించి 2015 సాధారణ బదిలీలలో భాగంగా మండవల్లి మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతపాడుకు బదిలీ అయ్యారు. అక్కడ నుండి 2023 సాధారణ బదిలీల్లో భాగంగా కైకలూరు మండలం గోనేపాడుకు బదిలీగా వచ్చినా ఆయన ప్రస్తుతం ఇక్కడే పని చేస్తున్నారు. 2017 ఉపాధ్యాయులకు ఇచ్చినటువంటి వృత్యంతర శిక్షణా కార్యక్రమాలకు జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ గా పని చేసి, %ఝు=ా% కోఆర్డినేటర్ గా, 2023 లో జ్ఞాన జ్యోతి జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్ గాను సేవలందించారు. మండలంలో కాంప్లెక్స్ స్థాయిలో జరిగే ప్రైమరీ కాంప్లెక్స్ లకు రిసోర్స్ పర్సన్ గా కూడా పనిచేస్తున్నారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులు ఎన్రోల్మెంట్ పెరుగుదలకు కృషి చేయడం విద్యార్థులు తప్పనిసరిగా రోజు పాఠశాలకు హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవడం, పాఠశాల స్థాయిలో జరిగే అనేక రకమైన జాతీయ భావం పెంపొందించే కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించి విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తున్నారు.

# ఎంపీ తో భేటీ అయిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4 :** జగ్గంపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ బుధవారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తో భేటీ అయ్యారు. ఎంపీ జగ్గంపేట వచ్చిన సందర్భంగా ఆయన్ను కలిశారు. ఎన్నికల అనంతరం జగ్గంపేట విచ్చేసిన ఎంపీ ఉదయ శ్రీనివాసు కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని తుమ్మలపల్లి రమేష్ సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ఎస్సై హరీష్ కుమార్.



**అల్లవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 04.**వినాయక చవితి ఉత్సవాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అని వినాయకుని విగ్రహాల ఏర్పాటు విద్యుత్ మైక్ పరిమిషన్లు ఎప్పటిలాగే ముందుగా అనుమతులు కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాలి అని ఎస్ఐ హరీశ్ అన్నారు
వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో ఆలయ కమిటీ నిర్వాహకులు శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. రోడ్లపై దేవుని పేరిట చందాలు వసూలు చేసేటప్పుడు ఎవరిని డిమాండ్ చేయకుండా దేవుని కోసం ఎవరైనా స్వచ్ఛందంగా చందాలు ఇస్తేనే తీసుకోవాలి అన్నారు.వినాయక ఉత్సవాలు పేరిట రాత్రి సమయాల్లో రికార్డింగ్ డాన్సులు గాని చట్ట విరుద్ధమైన పనులు ఎవరైనా పాల్పడితే ఉపేక్షించేది లేదు ఎక్కడైనా ఆలయాల వద్ద రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహిస్తే ఆలయ నిర్వహకులపై కేసులు నమోదు చేస్తాం అని తెలిపారు

# వినాయక చవితి ఉత్సవాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సిందే



**జగ్గంపేట, పెన్ పవర్, సెప్టెంబర్ 4 :** వినాయక చవితి ఉత్సవాలకు కమిటీ సభ్యులంతా తప్పనిసరిగా అనుమతులు తీసుకో వాల్సిందేనని జగ్గంపేట సీఐ ఎస్ లక్ష్మణరావు తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన సింగల్ విండో ప్రకారం అనుమతులు తీసుకొని చవితి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. ఏ చోట పందిళ్ళు వేస్తున్నారు, విగ్రహాల ఎత్తు తదితర వాటిపై ప్రభుత్వం విడుదల చేసిన వెబ్ సైట్ లో నమోదు చేసుకొని అనుమతి ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నారు. పందిళ్ల వద్ద అసాంఘిక కార్యక్రమాలు చెప్పరాదని హెచ్చరించారు. నిమజ్జనాల సమయంలో మద్యం సేవించి తిరగరాదన్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలని సీఐ లక్ష్మణరావు ప్రజలకు సూచించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com